

కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో ప్రజావాణిలో జడ్సీ అపూర్వ్ చౌహాన్, ఇతర అధికారులు.

ప్రజావాణికి 29 ఫిర్యాదులు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 29 ఫిర్యాదులు వచ్చాయి. ఫిర్యాదులను వెంటనే ఆన్‌లైన్ చేయాలని జడ్సీ అపూర్వ్ చౌహాన్ అధికారులను ఆదేశించారు. టౌన్‌ప్లానింగ్‌కు అత్యధికంగా 14 ఫిర్యాదులు వచ్చాయి. యూబీడీ, ఎస్‌డబ్ల్యూఎం, ఇంజనీరింగ్, స్పోర్ట్స్ విభాగాలకు సంబంధించి అన్నీ సర్కిళ్ల నుంచి ప్రజలు సమస్యలను ప్రజావాణి దృష్టికి తీసుకొచ్చారు.



జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబరిదికి బొకే అందజేస్తున్న కార్పొరేటర్లు

జీహెచ్ఎంసీ కమిషనర్‌ను కలిసిన కార్పొరేటర్లు

బాలానగర్, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబరిదిని ఫతేనగర్, బాలానగర్, కేపీహెచ్‌బీ కాలనీ కార్పొరేటర్లు ఆయన కార్యాలయంలో కలిసి సమస్యలను వివరించారు. మొదట కమిషనర్‌కు పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఫతేనగర్ ఫ్లైఓవర్, శివాలయం రోడ్డు అండర్ పాస్ బ్రిడ్జి, శ్మశాన వాటికల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ సతీ‌ష్‌గౌడ్ కమిషనర్‌కు విన్నవించారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇందిరాగాంధీపురం నాలాలో పడి మృతి చెందిన పేదింటి బాలుడి కుటుంబాన్ని ఆదుకోవాలని సతీష్‌గౌడ్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. అనంతరం కేపీహెచ్‌బీ కాలనీ కార్పొరేటర్ మందాడి శ్రీనివాస రావు, బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి తమ డివిజన్‌లోని సమస్యలను కమిషనర్‌కు వివరించారు.



స్వచ్ఛ కార్మికులతో చర్చిస్తున్న సబీహా బేగం

పారిశుధ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి చెత్తను సేకరించాలి

అల్లాపూర్, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): పారిశుధ్య సిబ్బంది, స్వచ్ఛ కార్మికులు ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించాలని అల్లాపూర్ కార్పొరేటర్ సబీహా బేగం సూచించారు. సోమవారం స్వచ్ఛ కార్మికులు, ఆటో డ్రైవర్లతో కార్పొరేటర్ సమావేశం అయ్యారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, అందుకోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారికి పలు సూచనలు చేశారు. ప్రతి ఇంటికి గార్బేజ్ లిఫ్టింగ్ ఆటో వెళ్లాల్సిందేనన్నారు. చెత్తను ఆటోలోనే వేసేలా తమ పరిధిలోని గృహవాసులకు స్వచ్ఛ సిబ్బంది అవగాహన కల్పించాలని అన్నారు. రోడ్లపై, ఖాళీ ప్రదేశాల్లో చెత్తను వేయకుండా చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ సబీహా బేగం తెలిపారు. ఎవరైనా రోడ్లపై చెత్త వేస్తున్నట్టు కనిపిస్తే వెంటనే తన దృష్టికి తేవాలని స్వచ్ఛ ఆటో కార్మికులకు సూచించారు. కార్యక్రమంలో ఎస్.ఆర్.పి. సురేష్, రాంకీ సర్కిల్ ఇన్‌చార్జి సంతోష్, ఎస్ఎఫ్ఏలు అరుణ్, రవి, నాగేంద్ర, నర్సింహ, వార్డు ఇన్‌చార్జి శాంతి, స్వచ్ఛ ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



ఎన్నిక అనంతరం వంశీకృష్ణను పూలమాలలతో సత్కరిస్తున్న సంక్షేమ సంఘం సభ్యులు

పాండురంగ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా వంశీకృష్ణ శర్మ

అల్లాపూర్, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): మూసాపేట్ డివిజన్, పాండురంగా నగర్ కాలనీ అధ్యక్షుడి వంశీకృష్ణ శర్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల గడువు ఆదివారంతో ముగిసింది. ఒకే ఒక్క నామినేషన్ రావడంతో వంశీకృష్ణ అధ్యక్షుడిగా ఎన్నికైనట్టు ఎన్నికల నిర్వాహకులు అజయ్ సింగ్, సురేందర్, చంద్రరావు ప్రకటించారు. కాలనీలోని సమస్యలపై వివిధ శాఖలతో మాట్లాడి ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని నూతన అధ్యక్షుడు వంశీకృష్ణ పలువురు పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఉదయ్ కుమార్, ఇందర్ సింగ్, రామాంజనేయులు, శ్రీనివాస్‌గౌడ్, సుబ్బారాయుడు, వాసు, లలిత్ మోహన్, పరిమళ, షరీఫ్ పాల్గొన్నారు.

బాలాజీ సంతోష్ దాబాలో అగ్ని ప్రమాదం



కిచెన్‌లోంచి వస్తున్న మంటలు

బాలానగర్, డిసెంబరు 16(ఆంధ్రజ్యోతి): బాలానగర్ ప్రధాన రహదారి బీబీఆర్ ఆస్పత్రికి పక్కనే ఉన్న శ్రీ బాలాజీ సంతోష్ దాబాలో సోమవారం సాయంత్రం స్వల్ప అగ్ని ప్రమాదం సంభవించింది. కిచెన్‌లో ఉన్న చిమ్నిలో మంటలు ఒక్కసారిగా వ్యాపించడంతో దట్టమైన పొగలు అలుముకున్నాయి. వంట సామగ్రి ఆహార పదార్థాలు మంటల్లో కాలిపోయాయి. చిమ్నిలో చెలరేగిన మంటలను గుర్తించిన సిబ్బంది వెంటనే సనత్‌నగర్ ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న సనత్‌నగర్ ఫైర్ స్టేషన్ ఇన్‌చార్జి రాజు నేతృత్వంలో సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. ఘటనా స్థలానికి బాలానగర్ సీఐ టి.నర్సింహ్మారాజు, అడ్మిన్ ఎస్సై రామ్‌నారాయణ్, క్రైమ్ ఎస్సై సుభాష్, సిబ్బంది చేరుకుని అగ్నిప్రమాదానికి గల కారణాలను పరిశీలించారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని, స్వల్పంగా ఆస్తి నష్టం జరిగిందని పోలీసులు వెల్లడించారు. ఘటనా స్థలంలో చుట్టుపక్కల వారు భారీ సంఖ్యలో గుమ్మిగూడడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తింది.

అల్లాపూర్‌లో నీటి ఇబ్బందులు



ముందస్తు సమాచారం ఇవ్వాలని స్థానికుల వినతి

అల్లాపూర్, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పరిధిలో కొన్ని రోజులుగా నీటి సరఫరా సరిగా ఉండడం లేదని స్థానికులు వాపోతున్నారు. గాయత్రీనగర్ సెక్షన్ పరిధిలో పైప్‌లైన్ పగలడంతో సోమవారం వివేకానందనగర్, తులసీనగర్, లక్ష్మీనగర్, రామారావునగర్, అల్లాపూర్, సెంట్రల్ అల్లాపూర్, శివబస్తీ, పర్వత్ నగర్, శివాజీనగర్ ప్రాంతాల్లో నీటి ఇబ్బందులు తలెత్తాయి. ఇలాంటి పరిస్థితుల్లో ముందస్తు సమాచారమిస్తే ఉన్న నీటిని పొదుపుగా వాడుకుంటామని స్థానికులు కోరుతున్నారు. దీనిపై జలమండలి మేనేజర్ అన్వేత్ కుమార్‌ను వివరణ కోరగా, పైప్‌లైన్‌కు పగుళ్లు ఏర్పడటంతో మరమ్మతుల కోసం నీటిసరఫరా నిలిపామని, ముందస్తు సమాచారం ఇచ్చే అవకాశం కలగలేదన్నారు. షెడ్యూల్ ప్రకారం బుధవారం నీటి సరఫరా ఉంటుందని వెల్లడించారు.

అవినీతి అధికారిపై జీహెచ్ఎంసీ ఉద్యోగుల్లో చర్చ

ఆంధ్రజ్యోతి నిఘా

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): ఫైసలి స్తేనే పనులు.. ఫిర్యాదులు బుట్ట దాఖలు, టౌన్‌ప్లానింగ్ అధికారుల చేతివాటం శీర్షికతో సోమవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనంపై జీహెచ్ఎంసీ ఉద్యోగుల్లో చర్చ జరిగింది. సదరు అధికారిణి డీసీతో సమావేశమై సంజాయిషీ ఇచ్చుకున్నారని సమాచారం. టౌన్ ప్లానింగ్‌పై ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా ఆమె ముభావంగా ఉన్నారని పలువురు చెప్పారు. సదరు అధికారిణిపై డీసీ, జడ్సీ స్థాయిలో నివేదిక ఇవ్వకపోతే అసలుకే మోసం జరుగుతుందని తర్జనభర్జన పడుతున్నారట. అధికారిణి తీసుకున్న డబ్బులో ఎవరెవరికి భాగస్వామ్యం ఉందో తెలుసుకున్న తర్వాతనే తుది నిర్ణయానికి వచ్చే అవకాశం ఉందని సమాచారం. ప్రధాన కార్యాలయం వారు అడిగితే చూద్దాం లేదంటే దీనికి ఇంతటితో ఫుల్‌స్టాప్ పెడదాం అని అదే సర్కిల్‌కు చెందిన కొందరు ఉద్యోగులు సలహా ఇచ్చారట.

ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-2 పరీక్షలు

బాలానగర్, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన నాలుగు పరీక్షా కేంద్రాలలో సోమవారం గ్రూప్-2 పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు, 3 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్షలు జరిగాయి. బాలానగర్ సెయింట్ మార్టిన్ స్కూల్(5106)లో 912 మంది పరీక్ష రాయాల్సి ఉండగా 413, రెయిన్‌బో ఇంటిగ్రేటెడ్ జూనియర్ కళాశాల (5213)లో 720 మంది పరీక్ష రాయాల్సి ఉండగా 313 మంది, రెయిన్‌బో ఇంటిగ్రేటెడ్ డిగ్రీ కళాశాల(కోడ్-5212)లో 720 పరీక్ష రాయాల్సి ఉండగా 320 మంది, గీతాంజలి డిగ్రీ కళాశాల(5206)లో 576 మంది పరీక్ష రాయాల్సి ఉండగా 238 మంది పరీక్షకు హాజరైనట్లు అధికారులు వెల్లడించారు. పరీక్షా కేంద్రాల వద్ద బాలానగర్ పోలీసులు గట్టి నిఘాను ఏర్పాటు చేశారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం క్రిస్మస్ కానుకలు ఇచ్చింది

- ఎమ్మెల్యే కృష్ణారావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

హైదర్‌నగర్, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్లుగా అన్ని మతాల పండుగలను పేదలు సంతోషంగా జరుపుకోవాలని దుస్తులు పంపిణీ ఘనత ఆయనకే దక్కుతుందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. క్రిస్మస్ సందర్భంగా సోమవారం కూకట్‌పల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు డేవిడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పాస్టర్లకు ఎమ్మెల్యే సొంత నిధులతో దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి కేసీఆర్ అని కులాల వారి పండుగలకు కానుకలు, దుస్తులు ఇచ్చేవారిని, కాని నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని గాలి వదిలేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో క్రిస్టియన్లకు తాము అన్ని రకాలుగా అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, ఆవుల రవీందర్ రెడ్డి, పి.సతీష్‌గౌడ్, సబీహా గౌసుద్దీన్, శిరీషబాబురావు, మందడి శ్రీనివాసరావు, శ్రీహరి మహేశ్వరి, రోజారంగారావు, మాజీ కార్పొరేటర్లు, పాస్టర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

‘టీపీసీసీ లేబర్ సెల్’ సెక్రటరీగా గోకర్ల



బండిరమేష్ చేతుల మీదుగా పత్రాన్ని అందుకుంటున్న గోకర్ల లక్ష్మీనారాయణ

బాలానగర్, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): టీపీసీసీ లేబర్ సెల్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీగా గోకర్ల లక్ష్మీనారాయణ నియమితులయ్యారు. నియామక పత్రాన్ని టీపీసీసీ లేబర్ సెల్ చైర్మన్ ఆర్. ప్రకాశ్‌గౌడ్ చేతుల మీదుగా అందుకున్నారు. అనంతరం ఆయన కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్‌ను పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ పదవులు పొందిన నేతలు పదవులకే పరిమితం కాకుండా పార్టీ అభ్యున్నతికి పని చేయాలని సూచించారు.

మరో కార్యక్రమంలో...

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత తనదని కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండిరమేష్ అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త బాబ్జికుమార్ కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసి బాబ్జి కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఇందిరాగాంధీపురం నాలాలో పడి గల్లంతై మృతి చెందిన బాలుడి తండ్రికి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మయ్య, సూరజ్ తివారీ, రమేష్, యూసుఫ్, శివచౌదరీ, అయాజ్, కిట్టు, రమణ, రజి, బోజమ్మ పాల్గొన్నారు.

ఘనంగా ఐఐఆర్ఆర్ వ్యవస్థాపక దినోత్సవం



ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ఎం సుందరం చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న కె.మల్లికార్జునుడు

రాజేంద్రనగర్, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): జాతీయ వరి పరిశోధనా సంస్థ (ఐఐఆర్ఆర్) 60వ వ్యవస్థాపక దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ఎం సుందరం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రొటెక్షన్ ఆఫ్ ప్లాంట్ వెరైటీస్ అండ్ ఫార్మర్స్ రైట్స్ అథారిటీ చైర్మన్ డాక్టర్ త్రిలోచన మహాపాత్ర డాక్టర్ ఎస్‌వీఎస్ శాస్త్రి మెమోరియల్ లెక్చర్ ఇచ్చారు. దేశానికి అన్నం పెట్టే వ్యవసాయం రంగంలో పనిచేస్తున్న శాస్త్రవేత్తలు అభినందనీయులు అన్నారు. రైతాంగానికి మేలు చేసే పరిశోధనలు మరిన్ని రావాలన్నారు. ఐఐఆర్ఆర్ వ్యవసాయ ఉత్పత్తుల దిగుబడిలో చేస్తున్న కృషి గొప్పదన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, ఎస్‌బీఐ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేశ్‌కుమార్, ఐసీఏఆర్‌కు చెందిన సీడ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ డీకే యాదవ, నార్మ్ డైరెక్టర్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాసరావు, ఐఐఓఆర్ డైరెక్టర్ డాక్టర్ ఆర్‌కే మాథూర్, ఐఐఎంఆర్ డైరెక్టర్ డాక్టర్ తారా సత్యవతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐఐఆర్ఆర్‌లో చేపడుతున్న పరిశోధనలకు సంబంధించిన పలు పబ్లికేషన్‌లను విడుదల చేశారు.

ఐఐఆర్ఆర్ ఉద్యోగికి బెస్ట్ వర్కర్ అవార్డు

ఐఐఆర్ఆర్‌లో అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కె.మల్లికార్జునుడుకు బెస్ట్ వర్కర్ అవార్డు లభించింది. అవార్డును ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ఎం సుందరం చేతుల మీదుగా అందుకున్నారు.



ఫుట్‌బాల్ జట్టుకు ఇన్‌చార్జి వీసీ అభినందనలు

సౌత్ వెస్ట్ జోన్ ఫుట్‌బాల్ జట్టుకు ఎంపికైన క్రీడాకారులను జేఎన్‌టీయూ ఇన్‌చార్జి వీసీ బాలకృష్ణారెడ్డి సోమవారం అభినందించారు. క్రీడాకారులకు కావాల్సిన సదుపాయాలను కల్పిస్తామని, బాగా ఆడి వర్సిటీకి మంచి పేరు తీసుకురావాలన్నారు. స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ ప్రొఫెసర్ ఎస్ఎస్ దిలీప్, ఫిజికల్ డైరెక్టర్ నల్లగొండ అశోక్ పాల్గొన్నారు.

- కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి)

మోతీనగర్ కమ్యూనిటీహాల్లో ‘కళా సిల్క్స్’ చేనేత, హస్తకళా ప్రదర్శన ప్రారంభం



‘ఢాకా జాంధాని’ చీరను సందర్శకులకకు చూపుతున్న స్టాలు నిర్వాహకురాలు



ప్రదర్శనలో ‘జైపూర్ స్కర్ట్స్’, ‘సంగానేర్ ప్రింట్స్’ను ఆసక్తిగా తిలకిస్తున్న మహిళలు

అల్లాపూర్, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): చేనేత కార్మికులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో కళా సిల్క్స్ సంస్థ వివిధ ప్రాంతాల్లో చేనేత వస్త్ర, హస్తకళా ప్రదర్శనలు నిర్వహిస్తోందని సంస్థ ప్రతినిధి వికాస్ జైన్ తెలిపారు. తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టేలా పోచంపల్లి చీరలు, బెడ్‌షీట్స్, వెస్ట్ బెంగాళ్ జాంధాన్ని శారీస్, రాజస్థానీ కోటా శారీస్, మంగళగిరి, ఉప్పాడ, చీరాల, వెంకటగిరి, ధర్మవరం చీరలు, కళంకారీ చేనేత డ్రెస్ మెటీరియల్, లక్నో చికన్ వర్క్, వన్‌గ్రామ్ గోల్డ్ ఆభరణాలు, తిరోక్ష్ వస్త్రాలు, ప్రదర్శనలో అందుబాటులో ఉంచామని వికాస్ జైన్ తెలిపారు. మోతీనగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ కమ్యూనిటీ హాల్లో రోజూ ఉదయం 11 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ప్రదర్శన ఉంటుందన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు ఇలా ఉన్నాయి. టమోటా రూ. 15, వంకాయ రూ. 25, బెండకాయ రూ. 45, పచ్చి మిర్చి రూ. 28, బజ్జీమిర్చి రూ. 20, కాకరకాయ రూ. 38, బీరకాయ రూ. 60, క్యాబేజీ రూ. 18, బీన్స్ రూ. 55, క్యారెట్ రూ. 35, గోబీపువ్వు రూ. 30, దొండకాయ రూ. 45, చిక్కుడు కాయ రూ. 48, గోరు చిక్కుడు రూ. 28, బీట్‌రూట్ రూ. 33, క్యాప్సికం రూ. 80, ఆలుగడ్డ రూ. 28, కీర రూ. 35, దోసకాయ రూ. 18, సొరకాయ రూ. 20, పొట్లకాయ రూ. 18, కంద రూ. 55, ఉల్లిపొరక రూ. 40, ఉల్లిగడ్డ రూ. 49, మామిడి కాయ రూ. 15-20, అరటికాయ రూ. 8-9, చామగడ్డ రూ. 37, ముల్లంగి రూ. 4-5, చిలగడ దుంప రూ. 35, గుమ్మడికాయ రూ. 40, నిమ్మకాయలు రూ. 30-40, మునగ కాయలు రూ. 18-20, బొప్పాయి రూ. 40, పుట్టగొడుగులు రూ. 40, ఎండు మిర్చి రూ. 220, అల్లం రూ. 160, వెల్లుల్లి రూ. 400, చింతపండు రూ. 140, పండు మిర్చి రూ. 80, ఉసిరి రూ. 45, కరివేపాకు రూ. 100, పర్వల్ రూ. 55, పల్లీకాయ రూ. 60, లోబా రూ. 23, ఆ కాకరకాయ రూ. 60. పైన పేర్కొన్న ధరలు మంగళవారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.



కేపీహెచ్‌బీలో పారిశుధ్యం అస్తవ్యస్తం

కేపీహెచ్‌బీలో పారిశుధ్య నిర్వాహణ అధ్వానంగా తయారైంది. చెత్తాచెదారం తరలించకపోవడంతో వీధి కుక్కలు, పశువులు ఆహారం కోసం చెత్తకుప్పల వెంట తిరుగుతున్నాయి. రమ్యగ్రౌండ్ వద్ద దుర్వాసనతో పరిసర ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

- కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి)



పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

జేఎన్‌టీయూ 1971-75 పూర్వవిద్యార్థుల ఆత్మీయ కలయిక సోమవారం వర్సిటీ ప్రాంగణంలోని గోల్డెన్ జూబ్లీ హాల్‌లో అలూమ్నీ డైరెక్టర్ జ్యోతుల సురేష్‌కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కాలేజీ జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ రోజంతా పాత మిత్రులతో సరదాగా గడిపారు.

- కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి)

భవన నిర్మాణ కార్మికుడి మృతి

- యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

నిజాంపేట్, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): నిర్మాణంలో ఉన్న భవనానికి కూలి పనులకు వెళ్లి గోడలకు నీళ్లు కొడుతూ పైఅంతస్తు నుంచి క్రింద పడి తలకు, ఒంటికి తీవ్ర గాయాలు కాగా, ఆస్పత్రికి తీసుకువెళ్లి చికిత్స అందించే లోపు వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. వెస్ట్ బెంగాళ్ ప్రాంత్రానికి చెందిన చంద్రాదాస్ (55) ఆయన కుమార్తె పూజా దాస్ ఇరువురు బతుకు దెరువు కోసం బాచుపల్లి ప్రాంతంలోని సింహపురి కాలనీలో నివాసం ఉంటూ, నగేష్ లేబర్ క్యాంప్‌లో పని చేస్తున్నారు. ప్రగతినగర్ ప్రాంతంలో విక్టలిటీ ఇంజనీరింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్, అవలోన్ విస్టాలో కూలి పలును చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. సోమవారం రోజు మాదిరిగానే పనికి వెళ్లి తండ్రి, కుమార్తె కలిసి విఈసీ కన్‌స్ట్రక్షన్‌లో 10వ ఫ్లోర్‌లో ఫ్లాట్ నెం.177లో గోడలకు నీళ్లుకొట్టడానికి చంద్రాదాస్ వెళ్లాడు. కుమార్తె అదే కన్‌స్ట్రక్షన్‌లో గ్రౌండ్ ఫ్లోర్‌లో క్లీనింగ్ పనులు చేస్తుంది. ఉదయం 10 గంటల సమయంలో బిల్డింగ్ ముందు పెద్ద శబ్దం వచ్చింది. వెంటనే అక్కడ పని చేస్తున్న కూలీ లతో కలిసి ఏం జరిగిందో చూడగా తండ్రి కిందపడి తీవ్ర గాయాలతో కొన ఊపిరితో ఉన్నాడు. ఈ ప్రమాదంలో తల, చెవి, ముక్కు వంటి భాగాలకు తీవ్ర గాయాలయ్యాయి. తోటి కార్మికులతో కలిసి బాచుపల్లిలో మమత హాస్పటల్‌కు తీసుకెళ్లారు. మెరుగైన చికిత్స నిమిత్తం గాంధీకి తరలించారు. గాంధీలో డాక్టర్లు పరిశీలించి చూడగా అప్పటికే చంద్రాదాస్ మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. దీంతో కుమార్తె పూజాదాస్ మా నాన్న చావుకు కారణమైన ఇంజనీరింగ్, కన్‌స్ట్రక్షన్, బిల్డర్‌పై కూడా చర్యలు తీసుకోవాలని బాచుపల్లి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో ఆమె పేర్కొన్నది.

అన్‌లోడ్ చేస్తుండగా లారీ నుంచి కిందపడి కార్మికుడి మృతి

వనస్థలిపురం, డిసెంబరు 16(ఆంధ్రజ్యోతి): లారీలోని సరుకులను అన్‌లోడ్‌చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కిందపడ్డ కార్మికుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు, బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మన్సూరాబాద్‌కు చెందిన పుట్ట కొమురయ్య(53)కు ఇద్దరు పిల్లలు. కూతురికి పెళ్లైంది. కొడుకు, భార్యతో కలిసి కొమురయ్య జీవనం సాగిస్తున్నాడు. కొంతకాలంగా వనస్థలిపురం ఆటోనగర్‌లోని దీపక్ ట్రాన్స్‌పోర్ట్‌లో లేబర్‌గా చేస్తున్నాడు. ఈ క్రమంలో సోమవారం దీపక్ ట్రాన్స్‌పోర్ట్ వద్ద ఉదయం కొమురయ్య లారీలోని సరుకులకు అన్‌లోడ్ చేసే క్రమంలో ప్రమాదవశాత్తు తాడు తెగి లారీ పైనుంచి కింద పడిపోయాడు. దీంతో తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతిచెందాడు. కార్మికుల భద్రతకు ఎలాంటి చర్యలూ తీసుకోకపోవడంతోనే తమ కుటుంబ సభ్యుడు మృతి చెందాడని, తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మృతుని సభ్యులు దీపక్ ట్రాన్స్‌పోర్ట్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని బాధిత కుటుంబ సభ్యులకు నచ్చజెప్పి నిరసన విరమింపచేశారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

టాస్క్‌ల పేరుతో రూ.4.49 లక్షలు కాజేశారు

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్‌లో పెట్టుబడి పెట్టి పనిచేస్తే ఎక్కువ ఆదాయం వస్తుందని నమ్మించిన సైబర్ నేరగాళ్లు మహిళ నుంచి రూ.4.49 లక్షలు కాజేశారు. నగరానికి చెందిన మహిళ (40) పార్ట్‌టైం జాబ్‌కోసం ప్రయత్నిస్తుడగా గుర్తుతెలియని వ్యక్తులు తాము పింపిన లింక్‌లు ఓపెన్ చేసి రేటింగ్‌లు ఇస్తే డబ్బులు ఇస్తామన్నారు. టాస్క్ పూర్తి చేసిన ఆమె ఖాతాలో రూ.130 జమ చేశారు. మరో టాస్క్ ఇచ్చి పూర్తిచేసిన తర్వాత రూ.300 పంపారు. ఇలా పలు దఫాలుగా చేసి నమ్మకం వచ్చిన తర్వాత పెద్ద మొత్తంలో పెట్టుబడి పెడితే మంచి లాభాలు వస్తాయని నమ్మించారు. దీంతో ఆమె పలు దఫాలుగా రూ.4.49 లక్షలు చెల్లించింది. ఈ డబ్బు ఇవ్వాలంటే మరికొంత డబ్బు డిపాజిట్ చేయాలని చెప్పడంతో బాధితురాలు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేసింది.

సెలబ్రిటీలను మోసం చేసిన కాంతీదత్‌కు బెయిల్

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): త్రితియ గోల్డ్ జువెల్లరీ ట్రేడింగ్ పేరుతో వ్యాపారాన్ని ప్రారంభించి సెలబ్రిటీలతో పెట్టుబడులు పెట్టించి మోసం చేసిన కేసులో కాంతిదత్‌కు బెయిల్ మంజూరైంది. దీంతో అతను సోమవారం జైలు నుంచి విడుదలయ్యాడు. విశాఖకు చెందిన కాంతిదత్ వ్యాపారం చేసి డబ్బు సంపాదించాలనే లక్ష్యంతో హైదరాబాద్‌కు వచ్చాడు. ఈ క్రమంలో ముందుగా సస్టెయిన్ కార్ట్ పేరుతో కంపెనీ ఏర్పాటు చేసి ప్రారంభోత్సవానికి ఒక ఫ్యాషన్ డిజైనర్ సహకారంతో సినీ సెలబ్రిటీలను తీసుకొచ్చాడు. ఇలా సెలబ్రిటీలతో పరిచయాలు పెంచుకుని తన కంపెనీల్లో పెట్టుడులు పెడితే తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించాడు. దీంతో వారు రూ.కోట్లలో పెట్టుబడులు పెట్టారు. కొద్దిరోజుల తర్వాత సస్టెయిన్ కార్ట్ కంపెనీ మూసేసి త్రితియ జువెల్లరీ గోల్డ్ ట్రేడింగ్ వ్యాపారాన్ని ప్రారంభించాడు. ఇలా పలువురిని నమ్మించి రూ.100 కోట్లకు పైగా కొల్లగొట్టి మోసం చేశాడు. బాధితుల ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి సీసీఎస్‌కు అప్పగించగా ఇటీవల నిందితుడిని అరెస్ట్ చేశారు.

గుంతల రోడ్లకు మరమ్మతులు చేపట్టండి

మియాపూర్, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): అంతర్గత రహదారులలో గుంతల రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటీ స్వర్ణపురి, ప్రశాంత్‌నగర్ నుంచి ఎంఎనగర్‌కు వెళ్లే అంతర్గత రహదారుల్లో మలుపుల వద్ద మోకాళ్లలోతు గుంతలు ఏర్పడి రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాహనదారులు గుంతల్లో పడ్డారని, ఇదే విషయాన్ని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయగా తాత్కాలికంగా మరమ్మతులు చేశారని వారన్నారు. డ్రైనేజీల లీకేజీలు, మ్యాన్‌హోల్స్ పొంగిపొర్లి గుంతల్లో మురుగునీరు నిలుస్తుంది. ఇప్పటికైనా సంబంధింత అధికారులు స్పందించి గుంతల రోడ్లకు మరమ్మతులు చేపట్టి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

చెత్తడంపింగ్ యార్డును తరలించండి

మియాపూర్, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): శ్రీదర్మపురి క్షేత్రం ఆలయాల సమీపంలోని సర్వేనెంబరు 100, 101లలో ఖాళీ ప్రదేశంలో జీహెచ్ఎంసీ అధికారులు ఏర్పాటు చేసిన చెత్తడంపింగ్ యార్డును మరో ప్రాంతానికి తరలించాలని కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు. ఈ విషయంపై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వారు మండిపడుతున్నారు. శేరిలింగంపల్లి, చందానగర్ జంట సర్కిళ్ల నుంచి చెత్తను తీసుకొచ్చి ఇక్కడ డంప్ చేస్తున్నారు. ఇక్కడి నుంచి ఆ వ్యర్థాలను జవహర్‌నగర్‌కు తరలిస్తున్నారు. ఈ క్రమంలో రహదారులు పరిసరప్రాంతాలు చెత్తమయంగా మారుతున్నాయి. చుట్టుపక్కల పరిసరాలలో దుర్వాసన వెలువడుతుంది. అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని దీప్తిశ్రీనగర్, ప్రశాంత్‌నగర్, హెచ్ఎంటీ, మక్తా ప్రజలు, ఆయా కాలనీ సంక్షేమసంఘాల సభ్యులు వాపోతున్నారు.



వివేకానందనగర్ డివిజన్ వెంకటేశ్వరనగర్ 35 బ్లాక్‌లో ఎర్ర లక్ష్మయ్య ఆధ్వర్యంలో జరిగిన అయ్యప్ప పూజలో పాల్గొన్న కార్పొరేటర్ రోజాదేవి
-హైదర్‌నగర్, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి)

మక్తాచెరువు అభివృద్ధి ఎవరికీ పట్టదా?

- గుర్రపుడెక్కతో నిండి మైదానాన్ని తలపిస్తున్న వైనం
- సగానికి పైగా విస్తీర్ణంలో అక్రమ నిర్మాణాలు
- సుందరీకరణకు అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలంటున్న ప్రజలు

మురుగు, చెత్తాచెదారంతో దుర్గంధభరితంగా మారిన చెరువు



గుర్రపుడెక్కతో నిండిన మక్తామహబూబ్‌పేట చెరువు



చెరువు పరిసరాల్లో చెత్తా చెదారం

మియాపూర్, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): 400 ఏళ్ల చరిత్ర కలిగిన మక్తామహబూబ్‌పేట గ్రామంలోని చెరువుపై అధికారులు నిర్లక్ష్యం పై కనుమరుగయ్యే స్థితికి చేరుకుంది. స్థానికులతో పాటు పరిసర ప్రాంత వాసులకు మక్తా పెద్దచెరువు తాగు, సాగు నీటిని అందిస్తోంది. అయితే ప్రస్తుతం ఈ చెరువు సగానికిపైగా ఆక్రమణలకు గురైంది. ఓ వైపు గుర్రపుడెక్కతో మైదానాన్ని తలపిస్తుండగా.. మరోవైపు చెత్తతో డంపింగ్‌యార్డుగా మారింది. చుట్టూ ఫెన్సింగ్ లేకపోవడం, చెరువు హద్దులు కనుమరుగవ్వడంతో రోజురోజుకు పరిస్థితి దారుణంగా మారుతోంది. మక్తామహబూబ్‌పేట సర్వే నంబర్ 121లో దాదాపు 20 ఎకరాల్లో చెరువు ఉండగా.. ఎఫ్‌టీఎల్‌తో సుమారు 50 ఎకరాల విస్తీర్ణం ఉంది. చెరువుకట్ట రహదారిని అభివృద్ధి చేయకపోవడంతో ఇది ప్రమాదభరితంగా మారింది. గుంతలు, ఫెన్సింగ్ లేకపోవడం, ఇరుకు రహదారి కావడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. మక్తా చెరువు కట్ట రహదారికి కొద్ది కిలోమీటర్ల దూరంలోని బాచుపల్లి, ఐడీఏబొల్లారం, జిన్నారం వంటి పారిశ్రామిక వాడలు, అనేక విద్యాసంస్థలు ఉండటంతో విద్యార్థులు, కార్మికులు, ఉద్యోగులు రాత్రి, పగలు తేడా లేకుండా ప్రయాణం సాగిస్తుంటారు. నీటి ప్రవాహానికి ఎత్తులో ఉండాల్సిన ఈకట్ట చెరువులో కలిసిపోవడంతో గతంలో ముగ్గురు వాహనదారులు ఇందులో పడి మృతిచెందారు. ఫెన్సింగ్ లేకపోడం మూలంగా ఓ మహిళ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుంది.

కాలుష్యం బారిన..

చెరువుకు ఆనుకుని ఎఫ్‌టీఎల్ ప్రాంతంలో అనేక అక్రమ నిర్మాణాలు ఉండటంతో పాటు గ్రామ కంఠంలోనూ వేలాది మంది నివసిస్తున్నారు. దీంతో ఇక్కడి మురుగు నీరంతా చెరువులో చేరి దుర్గంధభరితంగా మారింది. ఫెన్సింగ్ లేకపోవడంతో స్థానికులు ప్లాస్టిక్ వస్తువులతో పాటు జంతువుల కళేబరాలు, మాంసాల వ్యర్థాలు, చెత్త తీసుకువచ్చి ఈ చెరువులోనే పడేస్తున్నారు. ఆహ్లాదంగా పచ్చదనంతో ఉండాల్సిన చెరువు ప్రస్తుతం మురుగునీరు, గుర్రపుడెక్క, చెత్తాచెదారంతో కంపు కొడుతోంది.

చెరువును సుందరీకరించాలి



దశాబ్దాల తరబడి ఈ చెరువును ఎవరూ పట్టించుకోవడం లేదు. నిత్యం రద్దీగా ఉండే చెరువు కట్ట రహదారి గుంతలమయంగా మారింది. స్థానికులు చెత్త వేయడంతో పాటు మురుగునీరు కలుస్తోంది. ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణాలు చేపట్టి సగానికిపైగా చెరువును కబ్జా చేశారు. అధికారులు చొరవ తీసుకుని చెరువును సుందరీకరించాలి.

- అభిరామ్‌గౌడ్, మక్తామహబూబ్‌పేట

సుందరీకరణకు చర్యలు తీసుకుంటాం



ఇప్పటికే మియాపూర్ డివిజన్‌లో ఉన్న అనేక చెరువులను కబ్జాదారుల నుంచి కాపాడి ముందుగా పెద్దచెరువులను అభివృద్ధి చేశాం. మరికొన్నిచోట్ల పనులు కొనసాగుతున్నాయి. మక్తాచెరువు అభివృద్ధి, సుందరీకరణ కోసం ప్రభుత్వం నుంచి నిధులు తీసుకువచ్చి పనులు ప్రారంభిస్తాం. అదేవిధంగా మురుగునీరు, చెత్తాచెదారం లేకుండా చర్యలు తీసుకుంటాం. త్వరలో ఫెన్సింగ్ పనులు చేపడతాం.

- ఉప్పలపాటి శ్రీకాంత్, మియాపూర్ కార్పొరేటర్

అన్‌లోడ్ చేస్తుండగా లారీ నుంచి కిందపడి కార్మికుడి మృతి



కొమురయ్య(ఫైల్)

వనస్థలిపురం, డిసెంబరు 16(ఆంధ్ర జ్యోతి): లారీలోని సరుకులను అన్‌లోడ్‌చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కిందపడ్డ కార్మికుడు అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ సంఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు, బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మన్సూరాబాద్‌కు చెందిన పుట్ట కొమురయ్య(53)కు ఇద్దరు పిల్లలు. కూతురికి పెళ్లైంది. కొడుకు, భార్యతో కలిసి కొమురయ్య జీవనం సాగిస్తున్నాడు. కొంతకాలంగా వనస్థలిపురం ఆటోనగర్‌లోని దీపక్ ట్రాన్స్‌పోర్ట్‌లో లేబర్‌గా చేస్తున్నాడు. ఈ క్రమంలో సోమవారం దీపక్ ట్రాన్స్‌పోర్ట్ వద్ద ఉదయం కొమురయ్య లారీలోని సరుకులకు అన్‌లోడ్ చేసే క్రమంలో ప్రమాదవశాత్తు తాడు తెగి లారీ పైనుంచి కింద పడిపోయాడు. దీంతో తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతిచెందాడు. కార్మికుల భద్రతకు ఎలాంటి చర్యలూ తీసుకోకపోవడంతోనే తమ కుటుంబ సభ్యుడు మృతి చెందాడని, తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మృతుని సభ్యులు దీపక్ ట్రాన్స్‌పోర్ట్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని బాధిత కుటుంబ సభ్యులకు నచ్చజెప్పి నిరసన విరమింపచేశారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

భవన నిర్మాణ కార్మికుడు..

- మరో ఘనటలో

నిజాంపేట్, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): నిర్మాణంలో ఉన్న భవనానికి కూలి పనులకు వెళ్లి గోడలకు నీళ్లు కొడుతూ పైఅంతస్తు నుంచి క్రింద పడి తలకు, ఒంటికి తీవ్ర గాయాలు కాగా, ఆస్పత్రికి తీసుకువెళ్లి చికిత్స అందించే లోపు వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. వెస్ట్ బెంగాళ్ పాంత్రానికి చెందిన చంద్రాదాస్ (55) ఆయన కుమార్తె పూజా దాస్ ఇరువురు బతుకు దెరువు కోసం బాచుపల్లి ప్రాంతంలోని సింహపురి కాలనీలో నివాసం ఉంటూ, నగేష్ లేబర్ క్యాంప్‌లో పని చేస్తున్నారు. ప్రగతినగర్ ప్రాంతంలో విక్టలిటీ ఇంజనీరింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్, అవలోన్ విస్టాలో కూలి పలును చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. సోమవారం రోజూ మాదిరిగానే పనికి వెళ్లి తండ్రి, కుమార్తె కలిసి వితఈసీ కన్‌స్ట్రక్షన్‌లో 10వ ఫ్లోర్‌లో ప్లాట్ నెం.177లో గోడలకు నీళ్లుకొట్టడానికి చంద్రాదాస్ వెళ్లాడు. కుమార్తె అదే కన్‌స్ట్రక్షన్‌లో గ్రౌండ్ ఫ్లోర్‌లో క్లీనింగ్ పనులు చేస్తుంది. ఉదయం 10 గంటల సమయంలో బిల్డింగ్ ముందు పెద్ద శబ్దం వచ్చింది. వెంటనే అక్కడ పని చేస్తున్న కూలీ లతో కలిసి ఏం జరిగిందో చూడగా తండ్రి కిందపడి తీవ్ర గాయాలతో కొన ఊపిరితో ఉన్నాడు. ఈ ప్రమాదంలో తల, చెవి, ముక్కు వంటి భాగాలకు తీవ్ర గాయాలయ్యాయి. తోటి కార్మికులతో కలిసి బాచుపల్లిలో మమత హాస్పటల్‌కు తీసుకెళ్లారు. మెరుగైన చికిత్స నిమిత్తం గాంధీకి తరలించారు. గాంధీలో డాక్టర్లు పరిశీలించి చూడగా అప్పటికే చంద్రాదాస్ మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. దీంతో కుమార్తె పూజాదాస్ మా నాన్న చావుకు కారణమైన ఇంజనీరింగ్, కన్‌స్ట్రక్షన్, బిల్డర్‌పై కూడా చర్యలు తీసుకోవాలని బాచుపల్లి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో ఆమె పేర్కొన్నది.

టాస్క్‌ల పేరుతో రూ.4.49 లక్షలు కాజేశారు

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్‌లో పెట్టుబడి పెట్టి పనిచేస్తే ఎక్కువ ఆదాయం వస్తుందని నమ్మించిన సైబర్ నేరగాళ్లు మహిళ నుంచి రూ.4.49 లక్షలు కాజేశారు. నగరానికి చెందిన మహిళ (40) పార్ట్‌టైం జాబ్ కోసం ప్రయత్నిస్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు తాము పింపిన లింక్‌లు ఓపెన్ చేసి రేటింగ్‌లు ఇస్తే డబ్బులు ఇస్తామన్నారు. టాస్క్ పూర్తి చేసిన ఆమె ఖాతాలో రూ.130 జమ చేశారు. మరో టాస్క్ ఇచ్చి పూర్తిచేసిన తర్వాత రూ.300 పంపారు. ఇలా పలు దఫాలుగా చేసి నమ్మకం వచ్చిన తర్వాత పెద్ద మొత్తంలో పెట్టుబడి పెడితే మంచి లాభాలు వస్తాయని నమ్మించారు. దీంతో ఆమె పలు దఫాలుగా రూ.4.49 లక్షలు చెల్లించింది. ఈ డబ్బు ఇవ్వాలంటే మరికొంత డబ్బు డిపాజిట్ చేయాలని చెప్పడంతో బాధితురాలు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేసింది.

తేవర్ బార్‌లో మాజీ ఉద్యోగులే చోరీ

- వారికి జాబ్ ఎక్కడా దొరక్క, దొంగతనానికి ప్లాన్
- నిందితులు ఒడిశావాసులు
- ఒకరు అరెస్ట్, పరారీలో మరొకరు
- మొత్తం రూ.5లక్షల విలువైన సొత్తు స్వాధీనం



నిందితుల నుంచి పోలీసులు స్వాధీనం చేసుకున్న సొత్తు

రాయదుర్గం, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): రాయదుర్గం నాలెడ్జ్ సిటీలోని తేవర్ బార్‌లో చోరీకి పాల్పడిన నిందితులను రాయదుర్గం పోలీసులు అరెస్టు చేశారు. మొత్తం రూ.5 లక్షల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. రాయదుర్గం నాలెడ్జ్ సిటీలో తేవర్ బార్ అండ్ కిచెన్‌లో పనిచేసిన మాజీ ఉద్యోగులు పూరి జిల్లా, ఒడిశాకు చెందిన శుభమ్‌కుమార్ జెనా(26), అదే ప్రాంతానికి చెందిన బిశ్వజిత్ పాండా(25) రూమ్ మేట్స్‌గా యసుఫ్‌గూడలో ఉంటూ తేవర్ బార్‌లో పనిచేస్తున్నారు. కాగా శుభమ్ కుమార్ ప్రవర్తన సరిగ్గా లేక పోవడంతో బార్ యాజమాన్యం అతన్ని 3 నెలల క్రితం పనిలో నుంచి తొలగించింది. అదేవిధంగా బిశ్వజిత్ పాండాను సైతం కొద్ది రోజుల క్రితం పనిలో నుంచి తీసివేశారు. అప్పటి నుంచి ఇద్దరికీ ఎక్కడా పని దొరక్కలేదు. దీంతో తమను పనిలో నుంచి తీసివేసిన బార్ యాజమాన్యం దాచి ఉంచే డబ్బులను దోచేయాలని పథకం వేశారు. అందులో భాగంగా ఇద్దరూ కలిసి ఒక బొమ్మ పిస్తోల్‌ను కొన్నారు. దాంతో ఈనెల 9న ఉదయం 6 గంటల సమయంలో తేవర్ బార్ అండ్ రెస్టారెంట్ గ్రౌండ్ ఫ్లోర్‌కు వెళ్లి సెక్యూరిటీ గార్డును పిస్తోల్‌తో బెదిరించి ఆఫీసు తాళాలు లాక్కున్నారు. అనంతరం సెక్యూరిటీ గార్డును ఆఫీసు బీరువా ఉన్న గదికి తీసుకెళ్లారు. ఇనుప బీరువాను బద్దలు కొట్టి అందులో ఉన్న రూ.4.5 లక్షల నగదు, ఒక యాపిల్ ఐ పాడ్, మ్యాక్ బుక్‌ను తీసుకొని పారిపోయారు. అనంతరం సెక్యూరిటీ గార్డు బార్ యాజమాన్యానికి సమాచారం ఇవ్వడంతో బార్ అండ్ రెస్టారెంట్ పార్టనర్ కేఎస్‌వీ.శ్యామ్ అనిరుధ్ అదే రోజు రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తును పోలీసులు ప్రారంభించారు. బార్ అండ్ రెస్టారెంట్‌లో గతంలో పని చేసిన ఉద్యోగులే చోరీకి పాల్పడినట్లు తేలడంతో శుభమ్‌కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు. బిశ్వజిత్ పాండా పరారీలో ఉన్నాడు. తని నుంచి రూ.1.5 లక్షల నగదు, ఒక ఐ ప్యాడ్, మ్యాక్ బుక్, టాయ్ గన్ మొత్తం రూ.5 లక్షల విలువైన సొత్తును స్వాధీనం చేసుకొన్నారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.

సమష్టిగా కాలనీ అభివృద్ధికి కృషి చేయాలి

- నూతన అసోసియేషన్‌కు కార్పొరేటర్ వెంకటేష్ సూచన



కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌తో ఆల్విన్‌కాలనీ ఫేజ్-1 నూతన అసోసియేషన్ సభ్యులు

హైదర్‌నగర్, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఆల్విన్‌కాలనీ ఫేజ్-1 అసోసియేషన్ ఎన్నికల్లో గెలిచిన నూతన అసోసియేషన్ సోమవారం కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌ను, నాయకుడు రామకృష్ణగౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు నూతన అసోసియేషన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అందరూ కలిసి కాలనీ అభివృద్ధికి కృషిచేయాలన్నారు. తమ వంతు సహకారం ఎప్పుడైనా ఉంటుందన్నారు. కార్యక్రమంలో నాయకులు శివరాజ్‌గౌడ్, పోశెట్టిగౌడ్, కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్, ఉపాధ్యక్షుడు రామ్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ కుమారచారి, జాయింట్ సెక్రటరీ హేమలత, అడ్వైజర్లు నరసింగరావు, యాదవరెడ్డి, భీష్మకుమార్, మనోహర్, మోహన్‌రావు, శంకర్, లక్ష్మయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

- ఆల్విన్‌కాలనీ డివిజన్ దత్తాత్రేయకాలనీలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గుర్తించేందుకు నిర్వహిస్తున్న సర్వేను కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజాపాలనలో స్వీకరించిన అధికారులు వారి ఇళ్ల వద్దకు వెళ్లి సర్వే నిర్వహిస్తారన్నారు. సర్వే కోసం ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ యాప్‌లో లబ్ధిదారుల వివరాలను పొందుపరచడం జరుగుతుందన్నారు. సొంత స్థలం ఉండి, రేకుల ఇళ్లు ఉన్న లబ్ధిదారులను ఎంపిక చేసి వారు స్లాబు ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం నుంచి రూ.5లక్షల ఆర్థిక సాయం అందిస్తుంనదన్నారు. కార్యక్రమంలో రామకృష్ణగౌడ్, పాండుగౌడ్, రామకృష్ణ, సత్యనారాయణ, ఎంఎంసీకే శ్రీనివాస్, సర్వేయర్లు ముస్తఫా, కుమార్, జయలక్ష్మి, సుమన్, అరుణ్‌కుమారి తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇళ్ల సర్వేను నిర్వహిస్తున్న అధికారులు, చిత్రంలో కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్



ఆర్.కృష్ణయ్యను సన్మానిస్తున్న రామ్‌చందర్‌యాదవ్

ఆర్.కృష్ణయ్యకు శుభాకాంక్షల వెల్లువ

గచ్చిబౌలి, డిసెంబర్ 16 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీలో రాజ్యసభ్య సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసిన ఆర్.కృష్ణయ్యకు పరిగి నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే భేరీ రామ్‌చందర్ యాదవ్ కార్యకర్తలు, అభిమానులతో తరలివెళ్లి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



విద్యార్థులకు యూఫాంలు, నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న కుమార్‌యాదవ్

పేద విద్యార్థులకు సందయ్య ట్రస్ట్ అండ

గచ్చిబౌలి, డిసెంబర్ 16 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఎల్లప్పుడూ అండగా నిలుస్తోందని ట్రస్ట్ చైర్మన్, మాజీ శాసనసభ్యుడు భిక్షపతియాదవ్ అన్నారు. సోమవారం మసీదుబండ, కొండాపూర్ హైస్కూల్, ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా యూనిఫామ్, నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ట్రస్ట్ సెక్రటరీ, కంటెస్టడ్ ఎమ్మెల్యే రవికుమార్‌యాదవ్ ట్రస్ట్ సభ్యులుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భిక్షపతియాదవ్ మాట్లాడుతూ పేద విద్యార్థుల చదువుకు ఎలాంటి ఆటంకం కలుగకుండా ఉండేందుకు గత రెండు దశాబ్దాలుగా తమ ట్రస్టు ఆధ్వర్యంలో సహకారం అందిస్తున్నామని తెలిపారు. వీటితో పాటు నియోజకవర్గంలో పేద ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు చేయించి కళ్లద్దాలు అందజేస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉమాదేవి, శ్రీనివాస్, సదానంద్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ఎం సుందరం చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న కె.మల్లికార్జునుడు

ఘనంగా ఐఐఆర్ఆర్ వ్యవస్థాపక దినోత్సవం

రాజేంద్రనగర్, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): జాతీయ వరి పరిశోధనా సంస్థ (ఐఐఆర్ఆర్) 60వ వ్యవస్థాపక దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ఎం సుందరం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రొటెక్షన్ ఆఫ్ ప్లాంట్ వెరైటీస్ అండ్ ఫార్మర్స్ రైట్స్ అథారిటీ చైర్మన్ డాక్టర్ త్రిలోచన మహాపాత్ర డాక్టర్ ఎస్‌వీఎస్ శాస్త్రి మెమోరియల్ లెక్చర్ ఇచ్చారు. దేశానికి అన్నం పెట్టే వ్యవసాయం రంగంలో పనిచేస్తున్న శాస్త్రవేత్తలు అభినందనీయులు అన్నారు. రైతాంగానికి మేలు చేసే పరిశోధనలు మరిన్ని రావాలన్నారు. ఐఐఆర్ఆర్ వ్యవసాయ ఉత్పత్తుల దిగుబడిలో చేస్తున్న కృషి గొప్పదన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, ఎస్‌బీఐ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేశ్‌కుమార్, ఐసీఏఆర్‌కు చెందిన సీడ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ డీకే యాదవ, నార్మ్ డైరెక్టర్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాసరావు, ఐఐఓఆర్ డైరెక్టర్ డాక్టర్ ఆర్‌కే మాథూర్, ఐఐఎంఆర్ డైరెక్టర్ డాక్టర్ తారా సత్యవతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐఐఆర్ఆర్‌లో చేపడుతున్న పరిశోధనలకు సంబంధించిన పలు పబ్లికేషన్‌లను విడుదల చేశారు.

ఐఐఆర్ఆర్ ఉద్యోగికి బెస్ట్ వర్కర్ అవార్డు

ఐఐఆర్ఆర్‌లో అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కె.మల్లికార్జునుడుకు బెస్ట్ వర్కర్ అవార్డు లభించింది. అవార్డును ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ఎం సుందరం చేతుల మీదుగా అందుకున్నారు.



సీసీరోడ్డు పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన

హైదర్‌నగర్, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలబెట్టేందుకు నిరంతరం కృషిచేస్తున్న పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. సోమవారం హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని సమతానగర్, జలవాయు విహార్, భాగ్యనగర్ కాలనీల్లో రూ.64లక్షలతో చేపట్టనున్న సీసీరోడ్ల నిర్మాణ పనులకు కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీల్లో మౌలిక వసతులు కల్పించడమే ధ్యేయంగా ముందుకెళ్తున్నామని తెలిపారు. ప్రతి కాలనీలో సీసీరోడ్లు, తాగునీరు, డ్రైనేజీ వంటి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం సహకరిస్తున్నారు. రోడ్డు పనుల నాణ్యత ప్రమాణాలతో పూర్తిచేయాలని ఆధికారులను ఆదేశించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలను అధికారులు తప్పని సరిగా పరిశీలించాలని, నిబంధనలు పాటించని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీలవాసులు పాల్గొన్నారు.

కల్లుగీత వృత్తిపై దాడులు చేస్తున్నారు

- గౌడ సంఘాల నాయకులు



సమావేశంలో అభివాదం చేస్తున్న గౌడ సంఘాల నాయకులు

పంజాగుట్ట, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చినప్పటి నుంచి కల్లుగీత వృత్తిపై ఎక్సైజ్ అధికారులు దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పలు గౌడ సంఘాల నాయకులు ఆరోపించారు. గౌడ సామాజిక వర్గానికి ఇచ్చిన ఒక్క హామీని కూడా రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చలేదన్నారు. తెలంగాణ గౌడ కలుగీత సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్ అధ్యక్షతన సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో 'ఏడాది కాంగ్రెస్ పాలన-కల్లుగీత వృత్తిపై దాడి' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఎక్సైజ్ శాఖ మంత్రిగా జూపల్లి కృష్ణారావును తప్పించాలని, కల్లుగీత వృత్తిని బీసీ శాఖలో కలపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 48 గంటల్లో ప్రభుత్వం స్పందించకపోతే ఇందిరాపార్కు వద్ద వేలాదిమందితో మహాధర్నా చేపడతామని వారు హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో గౌడ వృత్తికి అన్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటే అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ తమ వృత్తిని దెబ్బతీసేలా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఇప్పటి వరకు గౌడ సంఘాలు, కలుగీత వృత్తిదారులతో మంత్రి జూపల్లి ఒక్క సమావేశం సైతం ఏర్పాటు చేయలేదని విమర్శించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాల్‌రాజ్ గౌడ్, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడు ఎంవీ రమణ,గౌడ జన హక్కుల పోరాట సమితి అధ్యక్షులు యెలికట్టే విజయకుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శనగర్‌లో అన్నీ సమస్యలే

● పట్టించుకోని అధికారులు

షాపూర్‌నగర్, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం డివిజన్ ఆదర్శనగర్‌లో సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఏళ్లు గడచినా కాలనీ సమస్యలు పరిష్కారం కాలేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధుల సహకారం లేకపోయినా కాలనీ వాసులే ఇంటింటికి డబ్బులు కూడగట్టి కాలనీకి తాగునీరు తెచ్చుకున్నారు. ఎప్పుడో 20 సంవత్సరాల క్రితం వేసిన తక్కువ పైపులైన్లు నేడు కాలనీలో పెరిగిన జనాభాకు సరిపోక డ్రైనేజీ నిండి మురుగునీరు రోడ్లపై పారుతోంది. కాలనీలో రోడ్లు శిథిలావస్థకు చేరడంతో వాహనదారులు, పాదచారులు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. సమస్యలు పరిష్కరించాల్సిన అధికారులు, ప్రజాప్రతినిధుల పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



రోడ్డుపైనే పార్కింగ్ చేసిన వాహనాలు, డ్రైనేజ్ పైపులైను వేసేందుకు కొలతలు తీసుకుంటున్న సిబ్బంది

రోడ్డుపైనే వాహనాల పార్కింగ్

కాలనీకి వెళ్లే ప్రధాన రహదారిలో పోచమ్మగుడి పక్కనే ఓషాపు యజమాని రోడ్డుపైనే వాహనాలు పార్కింగ్ చేయడంతో గుడికి వచ్చే భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం అమ్మవారికి పూజలు నిర్వహించే భక్తులు వాహనాల పార్కింగ్‌తో గుడికి రావాలంటే ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు వాహనాల పార్కింగ్ చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ

కాలనీ ప్రారంభంలో వేసిన తక్కువ వ్యాసార్థం కలిగిన పైపులైను ప్రస్తుతం కాలనీ మొత్తం ఇళ్ల నిర్మాణం జరగడంతో ప్రజలకు తగిన విధంగా డ్రైనేజీ సరిపోక మ్యాన్‌హోల్స్ నిత్యం పొంగిపొర్లడంతో మురుగునీరు రోడ్లపైన పారుతున్నాయి. మురుగునీటిలో కాలనీ వాసులు రాకపోకలకు తీవ్ర అంతరాయం వాటిల్లుతుంది. కాలనీవాసులు ఎమ్మెల్యేను కలిసి సమస్యను వివరించగా సానుకూలంగా స్పందించిన ఆయన ఎస్టిమేషన్ వేయించి ఎక్కువ వ్యాసార్థం గల పైపులైను వేస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారని తెలిపారు.

తాగు నీరు రావడంలేదు

తాగునీరు లేని కాలనీలో ప్రారంభంలో ప్రజలు ఇక్కడ ప్లాట్లు కొనాలంటేనే భయపడ్డారు. 20 సంవత్సరాల క్రితం కాలనీ వాసులు ఏకమై ఇంటింటికి డబ్బులు వసూవులు చేసి 32 లక్షలు ప్రభుత్వానికి చెల్లించి తాగునీరు తెచ్చుకొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత నియోజకవర్గం మొత్తంలో ఫ్రీగా పైపులైనులు వేసి ఇంటింటికి తాగునీరు అందించారు. కానీ ప్రస్తుతం కాలనీలో సరిపడ నీరు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఆయన జలమండలి మేనేజర్‌కు సమస్యను వివరించారు. మేనేజర్ కాలనీలో తిరిగి నీటి సప్లైని పరిశీలించారు. రోడ్లు శిథిలావస్థకు చేరుకోవడంతో రోడ్లు గుంతల మయంగా మారాయని, మ్యాన్ హోల్స్ విరిగిపోయిన చోట కొత్తవి వేయాలని స్థానికులు కోరుతున్నారు.

సమస్యలు పరిష్కరించాలి

కాలనీలో నెలకొన్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలి కాలనీలో తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, శిథిలావస్థకు చేరుకొన్న రోడ్లతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదు. ఎమ్మెల్యే సహకారంతో సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాము. డ్రైనేజీ పైపులైను పాతది తొలగించి దాని స్థానం లో ఎక్కువ వ్యాసార్థం గల యూజీడీని ఏర్పాటుచేయాలి.



-ఎస్‌పీఎన్ చారి, కాలనీ అధ్యక్షుడు



జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌కు వినతిపత్రం అందజేస్తున్న సంక్షేమ సంఘం సభ్యులు

కాలనీల్లో సీసీ రోడ్లు వేయాలి

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): సీసీ రోడ్లను వేయాలని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌కు సంక్షేమ సంఘం సభ్యులు సోమవారం ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. జీడిమెట్ల డివిజన్‌లోని, గాయత్రీ నగర్‌కాలనీ పరిసర ప్రాంతాల్లో భవనాలు పెరుగుతున్నాయని, గాయత్రీకమాన్ నుంచి బృందావనం కాలనీ, వాసవి కన్‌స్ట్రక్షన్స్ వరకు ప్రధాన రహదారి పూర్తిగా గుంతల మయంగా మారిందని, పారిశుధ్య సిబ్బంది కాలనీల్లోకి రావడం లేదని, వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో అసోసియేషన్ అధ్యక్షుడు అచ్చుత్ వర్ధన్, కాలనీ వాసులు విజయ్‌భాస్కర్, శ్రీరాములు, శ్రీనివాస్‌రెడ్డి, మహేష్‌కుమార్, రాజారెడ్డి, శివరావు, రామరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



డీసీ నర్సింహకు వినతిపత్రం అందజేస్తున్న కోల రవిందర్ ముదిరాజ్

ప్లాస్టిక్ నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు

● సామాజిక కార్యకర్త రవీందర్

కుత్బుల్లాపూర్, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ నియంత్రణకు ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలపాలని సామాజిక కార్యకర్త, పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్ కోరారు. సోమవారం కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్ల ఉప కమిషనర్లు నర్సింహ, మల్లారెడ్డిలను సమాచార హక్కు చట్టం ద్వారా కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోటళ్లు, ఫంక్షన్ హాళ్లు, రెస్టారెంట్లలో నాణ్యతాప్రమాణాలు పాటించని ప్లాస్టిక్ కవర్లను వాడుతున్నారన్నారు. ఈ వ్యవస్థను కట్టడి చేయాలని అధికారులను కోరామన్నారు. ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు, కేసుల వివరాలు ఇవ్వాలని కోరారు.

పారిశుధ్య వ్యవస్థను మెరుగుపర్చాలి

● పలు కాలనీ సంక్షేమ సంఘాలు వినతి

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ జలమండలి ఐడీపీఎల్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణిలో స్ప్రింగ్ ఫీల్డ్ కాలనీ, సంజీవకాలనీనగర్, కైలాసహిల్స్, భూదేవిహిల్స్, వెంకటేశ్వరనగర్ తదితర కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జలమండలి జీఎం అశోక్‌కు వినతి పత్రాన్ని అదజేశారు. స్ప్రింగ్ కాలనీ, కైలాసహిల్స్, వెంకటేశ్వరనగర్ పాంతాల్లో ప్రజలకు అనుకూలంగా మురుగు నీటి వ్యవస్థను మెరుగు పరచాలని సంజీవగాంధీనగర్, షాపూర్‌నగర్‌లో లోప్రెషర్ వస్తుందని, పైప్‌లైన్ సామర్థ్యాన్ని పెంచాలని జీఎంను కోరారు. అనంతరం డీజీఎంలు మేనేజర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులకు సూచనలు చేశారు.

శాంతికి చిహ్నం క్రిస్మస్

గాజులరామారం, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): శాంతికి, సంతోషానికి చిహ్నంగా జరుపుకునే పండుగ క్రిస్మస్ అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి అన్నారు. గాజులరామారం డివిజన్ భవానినగర్ చర్చిలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఏకకాలంలో జరిగే పండుగ క్రిస్మస్ పండుగన్నారు. కార్యక్రమంలో గోపాల్ కృష్ణ, దండే రాజు, మర్లింగా, పవన్, అన్వర్, శ్రీనివాస్‌గౌడ్, సంజూ పాల్గొన్నారు.



ఐఐఆర్‌ఆర్ డైరెక్టర్ డాక్టర్ ఆర్‌ఎం సుందరం చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న కె.మల్లికార్జునుడు

ఘనంగా ఐఐఆర్‌ఆర్ వ్యవస్థాపక దినోత్సవం

రాజేంద్రనగర్, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): జాతీయ వరి పరిశోధనా సంస్థ (ఐఐఆర్‌ఆర్) 60వ వ్యవస్థాపక దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఐఐఆర్‌ఆర్ డైరెక్టర్ డాక్టర్ ఆర్‌ఎం సుందరం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రొటెక్షన్ ఆఫ్ ప్లాంట్ వెరైటీస్ అండ్ ఫార్మర్స్ రైట్స్ అథారిటీ ఛైర్మన్ డాక్టర్ త్రిలోచన మహాపాత్ర డాక్టర్ ఎస్‌వీఎస్ శాస్త్రి మెమోరియల్ లెక్చర్ ఇచ్చారు. దేశానికి అన్నం పెట్టే వ్యవసాయం రంగంలో పనిచేస్తున్న శాస్త్రవేత్తలు అభినందనీయులు అన్నారు. రైతాంగానికి మేలు చేసే పరిశోధనలు మరిన్ని రావాలన్నారు. ఐఐఆర్‌ఆర్ వ్యవసాయ ఉత్పత్తుల దిగుబడిలో చేస్తున్న కృషి గొప్పదన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, ఎస్‌బీఐ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేశ్‌కుమార్, ఐసీఏఆర్‌కు చెందిన సీడ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ డీకే యాదవ, నార్మ్ డైరెక్టర్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాసరావు, ఐఓఆర్ డైరెక్టర్ డాక్టర్ ఆర్‌కే మాథుర్, ఐఐఎంఆర్ డైరెక్టర్ డాక్టర్ తారా సత్యవతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐఐఆర్‌ఆర్‌లో చేపడుతున్న పరిశోధనలకు సంబంధించిన పలు పబ్లికేషన్‌లను విడుదల చేశారు.

భవన నిర్మాణ కార్మికుడి మృతి

● యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

నిజాంపేట్, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): నిర్మాణంలో ఉన్న భవనానికి కూలి పనులకు వెళ్లి గోడలకు నీళ్లు కొడుతూ పైఅంతస్తు నుంచి క్రింద పడి తలకు, ఒంటికి తీవ్ర గాయాలు కాగా, ఆస్పత్రికి తీసుకువెళ్లి చికిత్స అందించే లోపు వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. వెస్ట్ బెంగాళ్ పాంత్రానికి చెందిన చంద్రాదాస్ (55) ఆయన కుమార్తె పూజా దాస్ ఇరువురు బతుకు దెరువు కోసం బాచుపల్లి ప్రాంతంలోని సింహపురి కాలనీలో నివాసం ఉంటూ, నగేష్ లేబర్ క్యాంప్‌లో పని చేస్తున్నారు. ప్రగతినగర్ ప్రాంతంలో విక్టలిటీ ఇంజనీరింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్, అవలోన్ విస్టాలో కూలి పలును చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. సోమవారం రోజూ మాదిరిగానే పనికి వెళ్లి తండ్రి, కుమార్తె కలిసి విఈసీ కన్‌స్ట్రక్షన్‌లో 10వ ఫ్లోర్‌లో ఫ్లాట్ నెం.177లో గోడలకు నీళ్లుకొట్టడానికి చంద్రాదాస్ వెళ్లాడు. కుమార్తె అదే కన్‌స్ట్రక్షన్‌లో గ్రౌండ్ ఫ్లోర్‌లో క్లీనింగ్ పనులు చేస్తుంది. ఉదయం 10 గంటల సమయంలో బిల్డింగ్ ముందు పెద్ద శబ్దం వచ్చింది. వెంటనే అక్కడ పని చేస్తున్న కూలీలతో కలిసి ఏం జరిగిందో చూడగా తండ్రి కిందపడి తీవ్ర గాయాలతో కొన ఊపిరితో ఉన్నాడు. ఈ ప్రమాదంలో తల, చెవి, ముక్కు వంటి భాగాలకు తీవ్ర గాయాలయ్యాయి. తోటి కార్మికులతో కలిసి బాచుపల్లిలో మమత హాస్పటల్‌కు తీసుకెళ్లారు. మెరుగైన చికిత్స నిమిత్తం గాంధీకి తరలించారు. గాంధీలో డాక్టర్లు పరిశీలించి చూడగా అప్పటికే చంద్రాదాస్ మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. దీంతో కుమార్తె పూజాదాస్ మా నాన్న చావుకు కారణమైన ఇంజనీరింగ్, కన్ స్ట్రక్షన్, బిల్డర్‌పై కూడా చర్యలు తీసుకోవాలని బాచుపల్లి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో ఆమె పేర్కొన్నారు.

రోడ్డును విస్తరించారు.. వంతెనను మరిచారు



రోడ్డును విస్తరించి నాలా విస్తరణకు సీసీ వేసి వదిలేసిన దృశ్యం

కుత్బుల్లాపూర్, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నగరంలో రోడ్ల విస్తరణ అనివార్యంగా మారింది. ప్రతి సంవత్సరం వేలల్లో జనాభా, వారికి అవసరానికి సమానంగా వాహనాలు సైతం పెరిగిపోతున్నాయి. ఇందులో భాగంగా కుత్బుల్లాపూర్ సర్కిల్ అంబేడ్కర్ విగ్రహం చౌరస్తా నుంచి కుత్బుల్లాపూర్ గ్రామం వరకు, బీరప్పనగర్ మీదుగా దత్తాత్రేయనగర్ మీదుగా సుచిత్ర వరకు రోడ్డు విస్తరణకు రెండు సంవత్సరాల క్రితం శ్రీకారం చుట్టారు. ప్రణాళిక ప్రకారం కోట్ల రూపాయల నిధులను అధికారులు కేటాయించి విడుదు చేయగా రోడ్డును వేశారు. అయితే బీరప్పనగర్, సర్కిల్ కార్యాలయం మధ్యలోని వరద నీటి కాలువ నిర్మాణానికి సైతం ప్రత్యేక నిధులు కేటాయించారు. నాలాపై సీసీ వేయించిన అధికారులు దానిపై దిమ్మెలను వేయించలేదు. విస్తరణతో రోడ్డు వెడల్పుగా మారినప్పటికీ సదరు నాలా వద్దకు వెళ్లగానే ఇరుకుగా మారింది. దీంతో రాత్రి సమయంలో వాహనదారులు ప్రమాదాల భారిన పడుతున్నట్లు స్థానికులు తెలుపుతున్నారు. ఇంజినీరింగ్ శాఖాధికారులు స్పందించి నాలాలను సైతం విస్తరించేందుకు చొరవ చూపి ప్రమాదాలను అరికట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

ప్రభుత్వ భూములను కాపాడాలి: బీజేపీ


అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

దుండిగల్, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్‌పల్లిలో ప్రభుత్వ భూమి సర్వే నంబరు 227/1లో 153 ఎకరాలు రెవెన్యూ రికార్డుల్లో ఉండగా, సాయి నాథ్ సొసైటీని ఏర్పాటు చేసుకున్న కొందరు, దాన్ని కబలించడానికి ప్రయత్నాలు చేస్తు న్నారని, దీనిపై సమగ్ర విచారణ జరిపి, తగిన చర్యలు తీసుకొని భూమిని కాపాడాలని బీజేపీ నాయకులు ఆకుల సతీష్ స్థానికులతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డికు ప్రజావాణిలో సోమవారం ఫిర్యాదు చేశారు. సాయినాథ్ సొసైటీ ద్వారా హై కోర్టులో ఎనిమిది కేసులు ఈ భూమిపై విచారణ జరుగుతున్నా. అప్పటి అడిషనల్ కలెక్టర్ జగన్మోహన్‌రావు ఇచ్చిన రిపోర్టు ఆధారంగా ఇటీవల హైకోర్టు తీర్పు ఇస్తూ, ఈ భూమిపై తుది నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసింది. వాస్తవంగా ఈ భూమిపై సాయి నాథ్ సొసైటీకి అనుకూలంగా కోర్టు తీర్పుఇవ్వడం చూస్తుంటే, అధికారులకు ప్రభుత్వ భూమి అని రిపోర్టు ఇచ్చినా, కాపాడుకునే స్థితి లేకుండా పోయిందని ఆకుల సతీష్ ఆరోపించారు. ఇప్పటికైనా ఈ భూమిని కాపాడడానికి అవసరమైతే హైకోర్టు అపీళ్లకు వెళ్లి, ఈ భూమిని కాపాడే చర్యలు తీసుకోవాలని కోరారు.

● నిజాంపేట్ సర్వే నంబరు 233/22లో 1.28 ఎకరం ప్రభుత్వ భూమిలో గతంలో మున్సిపల్ వైకుంఠ దామం కోసం రెవెన్యూ అధికారులు కేటాయించి, ఎన్‌ఓసీని కూడా జారీ చేశారు. కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వ సహకారంతో కల్వకుంట్ల కన్నారావు అనే వ్యక్తి ఆ స్థలాన్ని కబ్జా చేశాడని, దీనిపై కూడా విచారణ జరిపి స్మశాన వాటికి స్థలాన్ని కాపాడా లని కోరారు.

● సర్వే నంబరు 233/2లో నిజాంపేట్‌కు చెందిన కాంగ్రెస్ కో-ఆప్షన్ కార్పొరేటర్ సర్వే నంబరు 283ను చూపిస్తూ, 1000 గజాల ప్రభుత్వ భూమిలో అనుమతులు తెచ్చు కొన్నాడు. ఈ నిర్మాణంపై అప్పుడున్న కలెక్టర్ అమోయ్‌కుమార్ ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం హెచ్‌ఎండీఏ అధికారులు అనుమతులు రద్దు చేశారు. కానీ ఆక్రమదారుడు కోర్టుకెళ్లి స్టే తెచ్చుకొని నిర్మాణం పూర్తి చేసుకుంటున్నాడు. దీనిపై రెవెన్యూ అధికారులు కోర్టుకు సరైన కౌంటర్ ఫైల్‌చేసి, ఈ వెయ్యి గజాల ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని కోరారు. వీటన్నిటీపై పూర్తి వివరాలతో అడిషనల్ కలెక్టర్‌కు, లా అధికారికి సమర్పించారు. ఈ ఫిర్యాదు చేసిన వారిలో అరుణ్‌రావు, ఈశ్వర్‌రెడ్డి, మాధవరెడ్డి ఉన్నారు.



ర్యాలీలో పాల్గొన్న సీఐటీయూ నాయకులు

వేతన ఒప్పందం చేయాలని కార్మికుల ర్యాలీ

జీడిమెట్ల, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): నూతనవేతన ఒప్పందం చేయకుండా దీపక్ నైట్రైట్ కంపెనీ యాజమాన్యం కార్మికుల జీవితాలతో చెలగాట మాడుతుందని సీఐటీయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఎర్రఅశోక్, కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్‌లు విమర్శించారు. కంపెనీ యాజమాన్యానికి వ్యతిరేకంగా సోమవారం షాపూర్‌నగర్ రైతుబజార్ నుంచి దీపక్ నైట్రేట్ యూనిట్-2వరకు సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 22 నెలలుగా కార్మికుల వేతన ఒప్పందం చేయకుండా కాలయాపన చేస్తున్నారని, కార్మికులకు రావల్సిన ఇన్సెంటివ్ కూడా ఇవ్వలేదని ఆరోపించారు. దీంతో కార్మికుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయన్నారు. కంపెనీ జనరల్ మేనేజర్ నియంతలా వ్యవహరిస్తున్నారన్నారు. తక్షనమే వేతన ఒప్పందం చేయక పోతే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో పసుల అంజయ్య, దేవదానం, రావులస్వాతి, ప్రసాద్, శ్రీను, ఖలీల్, వినయ్, గోపాల్, షఫీ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పిస్తా: సురేష్‌రెడ్డి

జీడిమెట్ల, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి తాను శాయశక్తులా కృషి చేస్తానని సుభాష్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జి.సురేష్‌రెడ్డి అన్నారు. సాయిబాబానగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో మూత్రశాలలు లేక ఇబ్బందులు పడుతున్నామని ఆయన దృష్టికి తీసుకు రావడతో సోమవారం పాఠశాలకు చేరుకుని పరిశీలించారు. తప్పకుండా మూత్రశాలలు కట్టిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో శివ, శివాజీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాల్స్‌కు మరమ్మతులు

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): వాల్స్‌కు మరమ్మతులు చేయాలని సోమవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి జలమండలి అధికారులు స్పందించారు. జీడిమెట్ల డివిజన్‌లోని హెచ్‌ఏఎల్ రాఘవేంద్ర కాలనీ, ఇండియన్ పెట్రోల్ బంక్ సమీపంలోని వాల్స్‌కు కార్మికుడు రాంబాబు మరమ్మతులు చేపట్టారు.


వాల్‌కు మరమ్మతులు చేస్తున్న కార్మికుడు


కొలన్ హన్మంత్‌రెడ్డిని క్రిస్మస్ వేడుకలకు హాజరు కావాలని కోరుతున్న పాస్టర్లు

క్రిస్మస్ వేడుకలకు కొలన్ హన్మంత్‌రెడ్డికి ఆహ్వానం

నిజాంపేట్, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జీహెచ్‌ఎంసీ పరిధిలో ఉన్నటువంటి అన్ని డివిజన్‌ల్లో డిసెంబరు మాసంలో జరగబోయే క్రిస్మస్ సెలబ్రేషన్స్ నిమిత్తమై, డివిజన్ల వారిగా ఎంపిక చేసిన క్రిస్మస్ వేడుకలకు హాజరు కావాలని కుత్బుల్లాపూర్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డిని క్రిస్టియన్ అసోసియేషన్ సభ్యులు కోరారు. కార్యక్రమంలో క్రిస్టియన్ మైనార్టీ కో-ఆర్డి నేటర్ రవికుమార్, నియోజకవర్గ పాస్టర్ల అసోసియేషన్ చైర్మన్ గోడి శేఖర్, డీసీసీ ఉపా ధ్యక్షులు శ్రావణ్‌కుమార్ తదితరుల పాల్గొన్నారు.


ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరింస్తున్న శ్రీశైలంగౌడ్

సమస్యల పరిష్కారమే ధ్యేయం: శ్రీశైలంగౌడ్

షాపూర్‌నగర్, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ముందుంటామని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. సోమవారం షాపూర్‌నగర్‌లోని తన నివాసంలో పలువురు సంక్షేమ సంఘం నాయకులు, నాయకులు, ప్రజలు మర్యాదపూర్వకంగా కలిశారు. వివిధ కాలనీల్లో నెలకొన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. సమస్యల పరిష్కారం కోసం తనవంతు సహకారం అందజేస్తామన్నారు. కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళ్తామని వారికి హామీ ఇచ్చారు. నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, వినోద్‌లు ఉన్నారు.

విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయాలి


విద్యార్థుల నమూనాలను పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు విద్యతో పాటు వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి, ఉన్నతులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని మేడ్చల్ జిల్లా ట్రస్మా అధ్యక్షులు రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం రంగారెడ్డి డివిజన్‌లోని బ్రైట్ కాన్సెప్ట్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలో స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ వినోద్‌కుమార్ జాదవ్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ భావితరాల పిల్లలకు సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరమని ప్రతీ విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ తీసుకుంటూ వారు జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదిగేలా కృషి చేయాలన్నారు.

కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంజనేయులు, గడ్డమీది బాలరాజు, శ్యామ్, భూపాల్ రెడ్డి, నర్సింహులు పాల్గొన్నారు.